

# కలలుగనే... భూపతులు...

★

రచన: శ్రీ యన్ శేషగిరిరావు.

రాజకీయ వేత్తయగు భూపతి ఎలక్షన్ల ఫలితాలకై ఎదురు చూస్తూ, తన స్వార్థానికి కొందరిని నాశనము చేసి పట్టు పరుపుపై నిద్రపోతూ కలలు గంటున్నాడు...

తను ఎలక్షన్లలో విజయుడై ప్రధాని భూపతి అయ్యాడు. తన చుట్టు మంత్రులు, సీనియర్ అధికారులు అధికారేతరులు, ప్రజలు, పత్రికా విలేఖరులు; విందులు, వినోదములు వాటితో పాటు సన్మానాలు, ప్రారంభోత్సవాలు, ఇక అబ్బబ్బ ప్రధానియయి తనకు కాళీలేకుండా యుంటే పై దేశాలు నుంచి ఆహ్వానాలు వచ్చినా, తీరిపోయినా క్యాంపులు కొట్టి స్వదేశము వచ్చి ఆ స్వాక్[illegible]నీ, ప్రజల బాగోగులకని కోట్లు మిగిల్చి దానిని దాచేటందుకు తలుపు తీయగా అదోవిధంగా కలలు గంటున్న భూపతికి తలుపు తట్టిన శబ్దానికి మెలుకువ వచ్చి ఎఱ్ఱబారిన కళ్ళతో తలుపు తీశాడు అంతే... భూపతికి గుండె ఆగినంత పనియయింది. దానికి కారణము ఎదురుగా బ్రాందీ సీసాతో ఇన్‌స్పెక్టర్ నిలబడ్డాడు. అప్పుడు భూపతికి గత చరిత్ర కళ్ళ ముందు తిరిగింది.

◆ ◆ ◆

అది భూపతి ఇల్లు. ఆ ఇంటిలో రామూ సీతా అనే ఆదర్శ దంపతులు అద్దె కుంటున్నారు. సీతకు ఎంతి అందమున్నా గర్వము లేక పెద్దలయందు గౌరవముతో ఆదర్శవంతురాలై భర్త అనురాగమును పొందుతుండేది. రాముకూడా భార్య పట్ల అనురాగముతో యుంటుయుండేవాడు. ఆ ఆదర్శ దంపతుల అనురాగము భూపతి గుండెల్లో శూలమై గుచ్చేది. భూపతి అప్పుడప్పుడు అద్దెకై వస్తుయుండేవాడు. కాని అతను అద్దెకి అని అనేకంటె రాము భార్య సీతను చూడడానికే వెళ్తుయుండేవాడనుట సమంజసము. కాని రాము రాజకీయ వేత్తయగు భూపతితో కలిసి యుండుటకు జంకేవాడు. కారణం రాజకీయమనేది రా[illegible] పెద్దపెట్టుబడి వ్యాపారంలాంటిదని, ఎలక్షన్ల ముందు కోట్ల కొలది ధనమును ప్రజలపై పెట్టుబడిగా పెట్టి పదవి సంపాదించిన తరువాత పెట్టుబడికి తగ్గ లాభము సంపాదిస్తారనియు, దానికై ఎటువంటి పని చేయుటానికైనా వెనకాడరనియు, విషపూరితాలైన వారికళ్ళల్లో ఎవరైనా కోప దృష్టితో పడితే వారికుటుంబము అధోగతి పాలు అగుననియు తెలుసుకొని భూపతితో సావాసానికి వెనకడుగు వేశేవాడు.

కాలం గడుస్తుంది. ఎలక్షన్స్ వచ్చాయి. భూపతితో పోటీ అనేకమంది యువకులు రాజకీయ రంగములో

అడుగిడినారు. అందుకే భూపతి, రామునికూడా తన తరుపున ప్రచారమునకై పాల్గొనమని కోరినాడు. కాని రాము పార్టీలుమారే యిప్పటి రాజకీయాలన్ని, లక్షీ యానే కన్య డబ్బును ప్రజలపై విసిరి, ఆ కన్య, న్యామోహ ములో పడిన ప్రజల ద్వారా గెలిచే రాజలే స్వార్థ పరనాయకుల వృత్తిలలోకి తలదూర్చడమే యిష్టము లేని రాము దానికి అంగీకరించలేదు. అగ్నికి ఆజ్యమైన యీసంఘటనతో బూపతి రౌద్ర బూపతే అయ్యాడు. అందుకే సరియగు ప్రతీకారానికై నక్కవలెవేచి చూస్తు యున్నాడు. ఒక రోజున ఆఫీసు పని ఎక్కువై రాము ఆఫీసులో యుండగా భూపతి, రాము యింటికి వెళ్ళి తనకు గౌరవము చేయబోయిన అందాలరాశి సీతను అనుభవించి తన ప్రతీకారము తీర్చుకున్నాడు. శీలము పోగొట్టుకున్న భారత స్త్రీకి సంఘములో గౌరవము లేదు, ఆమె వాడి పోయిన పువ్వుతో సమా నము. భారత స్త్రీకి భద్రత యుండాలంటే యీ బూపతి లాంటి స్వార్థపరులను సంఘమునుండి పారద్రోలాలి. రక్తము కన్నీటి దారలై ప్రవహించేలాగ ఏడ్చి, తన భర్తకు తనముఖము జూప యిష్టము లేక, కన్నీటి నీళ్ళతో తన భర్తను కడసారి తలచుకొని, యీసంఘటన వ్రాసి, సీత ఆత్మహత్యతో, ప్రాణాము అనంత వాయువులో కలిసి పోయింది. ఆఫీసు నుంచి వచ్చిన రాము యీ సంఘట నతో బూపతిపై ప్రతీకారము తీర్చుకో దలచాడు. కాని తనలాంటి అభాగ్యులకు దిక్కెవరు? పెద్ద మనుషుల నెడి యీ బూపతిలాంటి రాంబందులు యీ భువిపై యున్నంతకాలము తనలాంటి పేదవారికి న్యాయము జరుగుతుందా? పేదల యుద్ధరణకై పాటు పడతా మంటు వారి నుండే లంచాలు తినే యీదేశ రాజకీయ నాయకులలోనే విభీషణులు, పార్టీలు మారే పెద్ద మను షులు, తనను నమ్మిన వారినే వెన్ను పోటుపొడిచే నరకంట కులు, తనకు న్యాయం జేస్తారా? పెద్దలయనే యీ రాంబందులు, గ్రద్దలు. తాము ఎత్తునువచ్చే వందేండ్లకు మా దేశాళ్ళు అంటే యీ ప్రజలంతా అనాలి, అప్పుడే వారికి సమాజంలో గౌరవము లేదా ఎదిరించిన వాడిని యిప్పుడు నాభార్య సీతలాగ, నాలాగ కుటుంబనాశనం జేస్తారు యని వాపోయిన రాము ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో యుండి ప్రతీకారమునకై పరుగువిడు తున్న మనస్సుకు కళ్ళెము వేసాడు.

బూపతిలాంటి స్వార్థపరులను దొంగచాటుగా దెబ్బ తీయాలనియు, దెబ్బకుదెబ్బ తీర్చాలని, తనభార్య ఆత్మ శాంతించాలని ఇన్స్పెక్టరుకు పూర్తి సంఘటన లేఖ వ్రాసి పంపాడు. కాని కిరాతకుడైన మాజీ మంత్రి బూపతి, రాముని కూడా యీలోకములో లేకుండా చేసాడు కాని యువతరం గుండెల్లో యుండుపోవు రాము హృదయా వేదనకు ప్రతీకారముగా లేఖ అందిన ఇన్ స్పెక్టరు, సీతశీలాన్ని అపహరించిన రోజు ఆ యింట త్రాగిన బ్రాంది సీసాపై బూపతి వేళ్ళముద్రలు, పూర్తి సాక్షాదారాలతో ఇంటికి వచ్చిన ఇన్ స్పెక్టర్‌ను జూచి భయపడిపోయాడు బూపతి. ఇన్ స్పెక్టరు పిలుపుతో యీలోకంలోకి వచ్చిన బూపతి, తనచేతికి బేడీలు వేస్తున్న ఇన్ స్పెక్టర్‌ను జూస్తు తనలాంటి స్వార్థ పరరూపరాక్షస రాజకీయ నేతలకు తగిన శిక్షయని తలచు కుంటు పోలీసు జీపు ఎక్కాడు...


